క్లుప్తంగా

చిట్యాల మున్సిపల్ కమిషనర్‌గా వీరేందర్



చిట్యాల: చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్‌గా పి.వీరేందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. చిట్యాల మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన మందడి రామదుర్గారెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు.

గ్రంథాలయానికి కంప్యూటర్ బహూకరణ



కంప్యూటర్, ప్రింటర్ అందజేస్తున్న శ్రీనివాసాచారి

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గ్రంథాలయానికి ఆ గ్రామస్తుడు, ఎస్ఆర్ఐ గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నక్కర్తి రామాచారి చేయూతనందించారు. తన తల్లిదండ్రులు లక్ష్మీ నారాయణ–సత్తమ్మ స్మారకార్థం రూ.70 వేల విలువ గల కంప్యూటర్, ప్రింటర్, సీసీ కెమెరాలను ఆయన సోదరుడు శ్రీనివాసాచారి ద్వారా మంగళవారం గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు వెల్లంకి లక్ష్మణాచారి, అంతటి శివలింగం, గోపగోని శ్రీనివాస్, నాయకులు దుబ్బ కుమార స్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల రామచంద్రం, బత్తుల వెంకటేశం, గరిషె చిట్టిబాబు, నక్కర్తి విజయ్‌కుమార్, బొడిగె శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిప్పర్తి తహసీల్దార్‌గా డి. స్వప్న

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి తహసీల్దార్ పద్మను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పద్మ మాడుగులపల్లికి బదిలీ కాగా ఆమె స్థానంలో కట్టంగూరులో పని చేస్తున్న డి.స్వప్న తిప్పర్తి తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

మున్సిపల్ కమిషనర్ బాలాజీ బదిలీ



బాలాజీని సత్కరిస్తున్న కౌన్సిలర్లు

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీ కమిషనర్ బాలాజీ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. మంగళవారం బాలాజీని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు పన్నాల పావనిశ్రీనివాస్‌రెడ్డి, గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీవెంకన్న, చౌగోని రజిత శ్రీనివాస్ సన్మానించారు.

11 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నకిరేకల్ : పట్టణంలోని వాసవీ నగర్‌లో గల చౌగోని సత్తయ్య తోటలో 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాసవీ నగర్ శివారులోని చౌగోని సత్తయ్య తోటలో డంపింగ్ చేస్తుండగా సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ సుధీర్‌కుమార్, పోలీసులు దాడి చేశారు. ఈక్రమంలో బియ్యం తీసుకువచ్చిన వారు పరారయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ సుధీర్‌కుమార్ తెలిపారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో జడ్జి పూజలు



పూజలు చేస్తున్న జిల్లా జడ్జి డి.దుర్గాప్రసాద్

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి డి.దుర్గాప్రసాద్ మంగళవారం పాత బస్తీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని తూప్రాన్‌పేటలలో గల ఎస్సీ బాలికల గురుకులంలో మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జయంత్‌కుమార్, ప్రిన్సిపాల్ ఓ.స్వర్ణరత్నం, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనాలు

- నిధులు సరిపోవడం లేదని నిర్మాణాలు నిలిపివేత
- అద్దె భవనాల్లో ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, చిన్నారులు



కొట్టాలలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

మర్రిగూడ: గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారం అందిస్తూ చిన్నారులకు ఆటపాటలలో కూడిన విద్యను అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సొంత భవనాలు కరువయ్యాయి. అరకొర అద్దె గదుల్లో ఇబ్బందులు పడుతూ అంగన్‌వాడీ టీచర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. చింతపల్లి ప్రాజెక్టు సమగ్ర శిశు సేవా పథకం 1987–88 సంవత్సరంలో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు కింద మర్రిగూడ మండలంలో మర్రిగూడ, శివన్నగూడ రెండు క్లస్టర్లకు సంబంధించి 45 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, నాలుగు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాలలోపు చిన్నారులు 964, మూడు సంవత్సరాల నుంచి 6 సంవత్సరాలలోపు చిన్నారులు 494 మంది, గర్భిణులు 256 మంది, బాలింతలు 232 మందికి పౌష్టికాహారం పొందుతున్నారు. 45 కేంద్రాల్లో 45 మంది టీచర్లు పనిచేస్తుండగా 39 మంది హెల్పర్లు(ఆయాలు) పనిచేస్తున్నారు. హజ్నాతండా, కమ్మగూడెం, లెంకలపల్లి–2, బండకింది తండా, లెంకలపల్లి–1, గర్నగడ్డ మొత్తం ఆరు హెల్పర్ పోస్టుల ఖాళీగా ఉన్నాయి.

ఎన్ఆర్ఈజీఎస్ నుంచి నిధులు మంజూరు..

మర్రిగూడ మండలంలో 49 కేంద్రాలకు గాను 37 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయి. మిగిలిన పది కేంద్రాలను పాత భవనాల్లో అద్దె చెల్లించకుండా, రెండు కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటిలో ఆరు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.8 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. అందులో హజ్నాతండా, శివన్నగూడ–1, రంగంతండాలు స్లాబ్ లెవల్, కొట్టాల, మేటిచందాపురం బేస్‌మెంట్ లెవల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీటికి నిధులను ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరు చేశారు. లెంకలపల్లి –2 సెంటర్‌కు జెడ్పీ నిధులు మంజూరు చేశారు. ఈ కేంద్రం కూడా స్లాబ్ లెవల్‌లో ఉంది. శివన్నగూడ బిల్డింగ్ గ్రామానికి చెందిన రాపోలు లక్ష్మమ్మ /జ్ఞాపకార్థం దాత రాపోలు యాదగిరి స్థలాన్ని అందించారు. కేంద్రానికి తలుపులు లేకపోవడంతో తలుపులకు ఆయన సొంత డబ్బులు అందించారు. ఇటీవల అసంపూర్తిగా ఉన్న పనులను ఆ స్థల దాత పూర్తి చేశారు. కానీ ఈ భవనానికి మరుగుదొడ్లు నిర్మించలేదు. మండలంలోని కొట్టాల, రంగంతండా, వెంకపల్లితండా, మేటిచందాపురం, పడమటితండా, నర్సింహాపురం, రాంరెడ్డిపల్లి ఏడు కేంద్రాలను గ్రామపంచాయతీలకు చెందిన పాత భవనాల్లో నిర్వహిస్తున్నారు. వీటికి అద్దె చెల్లించడంలేదు. చర్లగూడెం, లెంకలపల్లి–2కు ప్రస్తుతం ప్రతినెలా అద్దె చెల్లిస్తూనే ఉన్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలి

శివన్నగూడ–1 అంగన్‌వాడీ కేంద్రంలో తక్షణమే మరుగుదొడ్లు నిర్మించాలి. మలమూత్ర విసర్జనకు వెళ్లాలంటే చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్న పిల్లలు, బాలింతలు, గర్భిణులు వస్తుంటారు కాబట్టి వారికి ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి.

– శ్యామల, శివన్నగూడ

రూ. 8 లక్షల చొప్పున కేటాయించారు

గతంలో ఒక్కో అంగన్‌వాడీ భవనానికి రూ.8 లక్షల చొప్పున కేటాయించారు. నేడు అసంపూర్తిగా ఉన్న ఆ భవనాలను పూర్తి చేయడానికి ఆ నిధులు సరిపోకపోవచ్చు. అధిక నిధులు కేటాయించాలని సంబంధిత కాంట్రాక్టర్ కోరుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు భవనాలను సకాలంలో పూర్తి చేస్తాం.

– యశ్వంత్, పీఆర్ ఏఈ

జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలికి స్వాగతం



విజయభారతి సయానికి మొక్క అందజేస్తున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ: జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని నల్లగొండ జిల్లాలో మూడు రోజులు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆమె జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఆమెకు కలెక్టర్ దాసరి హరిచందన ఎలక్ట్రిసిటీ అతిథి గృహం వద్ద ఘనంగా స్వాగతం పలికి పూలమొక్క అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ చందనా దీప్తి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం విజయభారతి సయాని పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

నార్కట్‌పల్లి: జిల్లాలో మూడు రోజుల పర్యటనకు వచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయానికి మంగళవారం నార్కట్‌పల్లిలో తహసీల్దార్ పద్మ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, సీడీపీఓ హరిత, ఆర్ఐ తరుణ్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో రూ.50లక్షల హెచ్ఎండీఏ, రూ.8లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీరోడ్ల పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, ప్రత్యేకాధికారి సోమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, బ్లాక్, మండల, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, వల్లబోతు నారాయణ, నాయకులు బత్తుల శ్రీహరి, భార్గవ్, నర్సింహ, శ్రీనివాస్, కొంతం బుచ్చిరెడ్డి, పద్మ, నర్సింహా రెడ్డి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సీసీరోడ్ల పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మి, పోలోజు వనజ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల, కొయ్యడ సైదులుగౌడ్, సందగళ్ల విజయ, ఉబ్బు వరమ్మ, కాంశెట్టి శైలజ పాల్గొన్నారు.

విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి

రామగిరి(నల్లగొండ): ఆంగ్ల భాష ప్రాముఖ్యత తెలుసుకుని విదార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని గ్లోబల్ టీచర్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ గోనారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలోని నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లిషు లాంగ్వేజి టీచర్స్ అసోసియేషన్ నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో డైట్ కళాశాలలో జిల్లాస్థాయి స్పెల్ విజార్డ్, డ్రామా పోటీలు నిర్వహించారు. ముందుగా సరోజినాయుడు చిత్రపటానికి కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ వీరయ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పి.శ్రీకాంత్ జెడ్పీహెచ్ఎస్ కురంపల్లి కనగల్లు మండలం, టి శ్రవణ్‌కుమార్‌రావ్, మోడల్ స్కూల్ గుండ్లపల్లి, డ్రామా విభాగంలో ప్రథమ బహుమతి గర్ల్స్ హైస్కూల్ దేవరకొండ, కస్తూర్బా బాలికల విద్యాలయం వేములపల్లి విద్యార్థులు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ఫిబ్రవరి 26వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. నరేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆథోని, ఎల్టా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ అబ్బాస్ అలీ, కె.బాలిరాజు, నూనె విష్ణు, రాధాకిషన్, కోమటిరెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటయ్య, వీరవెళ్లి శ్రీనివాస్, నక్క వెంకట్ కె.సాగర్, హెప్సిబా, నీలా మానవి, గౌతమి, జోతిర్మయి, గీతాంజలి, రాణి, వెంకటరెడ్డి, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ విద్యా సంస్థల యాజమాన్యం

నల్లగొండ: పట్టణంలోని ఎస్ఆర్ విద్యా సంస్థ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ సెషన్ 1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన బొల్లా అక్షితారెడ్డి 94.09 పర్సంటైల్, మంచుకొండ వైశాలి 92.96, జీడిమాదల వర్ష 88.58, వీరమల్ల యోగేష్ 84.61, భూషిపాక సౌదామిని 80.55 పర్సంటైల్ సాధించారు. వీరిని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ దోనాల శ్రీనివాసరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, కమలాకర్, అరుణ్‌కుమార్, సరితారెడ్డి, నాగేశ్వర్‌రావు, నాగబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

'ప్రగతి' విద్యార్థుల ప్రతిభ



యూనిస్



నిఖిల్



హరి చక్రవర్తి

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎస్. చక్రవర్తి 98.92, నిఖిల్ 96.12, ఎండీ. యూనిస్ 96.0, జస్వంత్ 95.15, ముక్సిత్ 94.58, వైష్ణవి 92.90, రేణు మనీష్ 89.86, అనూష 89.77, దీప్తి 88.32, యశ్వంత్ సాయి 87. 95, వైష్ణవి 87.95,సంజన 86.32 పర్సంటైల్ సాధించారు. 36 మంది విద్యార్థులు 80 పర్సంటైల్ పైగా సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, సహకరించిన అధ్యాపక బృందానికి చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేంద్రబాబు, శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్‌రెడ్డిలు అభినందించారు.

ప్రమాదవశాత్తు కంది పంట దగ్ధం



కాలి బూడిదైన కంది పంట

కనగల్: ప్రమాదవశాత్తు కంది పంటకు నిప్పంటుకుని దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామపంచాయతీ ఆవాసం హాజలాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన ఆదిమల్ల సరిత తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో కంది పంటను సాగుచేసింది. పంటను కోసి చేనులో కుప్పపోసింది. ఎండిన తర్వాత కళ్లం చేసుకునే సమయంలో పక్కనే ఉన్న రైతు ఆదిమల్ల రమేష్ తన గెట్టుకు నిప్పుపెట్టాడు. క్రమంగా సరిత చేనులోకి మంటలు వచ్చి కందిపంట దగ్ధమైంది. తనకు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని సరిత ఆవేదన వ్యక్తం చేస్తుంది. తమ పంటకు నష్టం కలిగించిన రమేష్‌పై చర్యలు తీసుకుని నష్టపరిహారం ఇప్పించాలని సరిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు సరిత భర్త సైదులు తెలిపారు.

పేదరిక నిర్మూలనకు ప్రణాళిక సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న పాపారావు

మునుగోడు: బీజేపీ పాలనలోనే దేశంలో పేదరికం రోజురోజుకూ తగ్గిపోతోందని, రానున్న పదేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాని మోదీ ప్రణాళి సిద్ధం చేశారని బీజేపీ భువనగిరి పార్లమెంట్ ప్రభారి పాపారావు అన్నారు. మంగళవారం మునుగోడులో జరిగిన బీజేపీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22 నుంచి మునుగోడులో బీజేపీ బస్సు యాత్ర కొనసాగుతుందని, యాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. యాత్రలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పదేళ్లుగా ప్రధాని మోదీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ విశ్వగురువుగా మారిందన్నారు. బీజేపీ పాలనను దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, భువనగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, నియోజకవర్గ ప్రభారి విజయరావు, కోమటి వీరేశం, ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, దర్శనం వేణుకుమార్, వేదాంతం గోపీనాథ్, బొడిగె అశోక్ గౌడ్, ముంగి ధనంజయ్య, భవనం మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలను నిరసిస్తు ఈ నెల 16న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పానెం వెంకట్‌రావు, జిల్లా కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బాసాని వెంకటయ్య, గుండె రవి, నారాయణ, శ్రీనివాస్, సుధాకర్, శ్రీను, రమేష్, సైదయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

కనగల్: మండల పరిధిలోని చిన్నమాదారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం కత్తుల పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

నల్లగొండ రూరల్ : విద్యార్థులు ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ జానయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కళాశాలలో వివిధ ప్రైవేటు సంస్థలతో నిర్వహించిన ఉద్యోగ మేళాకు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక ప్రైవేటు రంగ సంస్థలతో ఉద్యోగ మేళా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామని తెలిపారు. రాత పరీక్షలో ఎంపికైన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు యాదగిరి, జుబెర్, కృష్ణ, బద్రి, ఖాన్, నరేష్, శేఖర్, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



శాలిగౌరారం: నగదు అందజేస్తున్న స్నేహితులు



మర్రిగూడ: ఆర్థికసాయం అందజేస్తున్న వెన్నమనేని దామోదర్‌రావు

మర్రిగూడ: మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వెన్నమనేని ప్రదీప్ రావు తన తండ్రి వెన్నమనేని దామోదర్‌రావు ద్వారా మంగళవారం మృతుడి తండ్రి పగిళ్ల రాములుకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెంకటంపేట బాలయ్య, బేత వెంకటేష్, నక్క కిరణ్‌కుమార్, పగిళ్ల రమేష్, మాదగోని నగేష్, పగిళ్ల నర్సింహ, ఐతగోని ఉపేందర్, బండి మధుకర్, ఐతగోని పాండు, సిరిపంగి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం: మండలంలోని మాధవరం కలాన్ గ్రామానికి చెందిన వీఆర్వో కొత్తపల్లి నరేందర్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. నిరుపేద అయిన నరేందర్ కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న ఆయన మిత్రులు బాధిత కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించారు. నరేందర్ దశదిన ఖర్మ సందర్భంగా మిత్రబృందం సేకరించిన రూ.31 వేలు, 50 కిలోల బియ్యాన్ని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మురారి సైదులు, ఉస్మాన్ పాష, కప్పల సైదులు, నగేష్, శివశంకర్, ఉపేందర్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ సుమలతకు సన్మానం

మునుగోడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న సుమలత ఇటీవల బదిలీ అయ్యారు. మంగళవారం ఆమెను ఎంపీపీ కర్నాటి స్వామి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



నల్లగొండలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ సభలో ఓ అభిమాని జోష్



సభను వీడియో తీస్తున్న యువకుడు



బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసుకున్న బౌన్సర్లు



పోలీస్ ఆడిటోరియంలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డి, చిత్రంలో గుత్తా

విటమిన్ మాత్రలు అందజేత

గట్టుపల్(చండూరు): విటమిన్ ఏ మాత్రలు ప్రతి విద్యార్థి తీసుకోవాలని గట్టుప్పల్ వైద్యాధికారి అశోక్ అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని శిశుమందిర్ పాఠశాలలో విటమిన్ ఏ మాత్రలను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు విటమిన్ ఏ లోపం రాకుండా ఉండేందుకే ప్రభుత్వం మాత్రలను అందజేస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి తప్పకుండా మాత్రలు వేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్, ఏఎన్ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

మునుగోడు : మండల కేంద్రంలోని మార్కొండయ్య ఆలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మిర్యాల మధుకర్ తెలిపారు. పూజలు ముగిసిన అనంతరం అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.